ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 79 | గురువారం 18 డిసెంబర్ 2025 | పేజీలు - 8 వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +

మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715





### లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ రంగాల్లో

# ప్రగతి దిశగా

## కార్యాచరణ అవసరం

**వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం**

**17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుదల**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు సూచన**

**అమరావతి, డిసెంబర్ 17 :**

వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తానని.. దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలని, లక్ష్యాలను చేరుకోవాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లకు సూచనలు చేశారు. గడిచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగామన్నారు. ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నామని.. మొత్తం 17 వర్టికల్స్‌లో ఫలితాలు సాధిస్తేనే (మిగతా 2లో)

### రుషికొండ భవనాలను

# మాకప్పజెప్పండి



**రుషికొండ భవనాల వినియోగంపై పలు కంపెనీల కీలక ప్రతిపాదనలు....**

**మ్యూజియంలు, హోటళ్లు, ఆసుపత్రులు తదితరాలు ఏర్పాటు చేస్తామంటూ ముందుకి**

**అమరావతి, డిసెంబర్ 17 :**

రుషికొండ భవనాల విషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగన్ హయాంలో నిర్మించిన ఈ నిర్మాణాల వినియోగం పైన కూటమి ప్రభుత్వం చర్చలు చేస్తోంది. ఏ విధంగా వీటిని ఉపయోగించుకోవాలో అభిప్రాయాలు సేకరిస్తోంది. ఇప్పటికే పలువురతో సమావేశాలు నిర్వహించింది . పలు ప్రముఖ హోటళ్లు.. ఆతిథ్య రంగంలో పేరున్న సంస్థలు తమ అభిప్రాయా లను వెల్లడించాయి. కాగా.. తాజాగా వీటి వినియోగం పైన కొత్త ప్రతిపాదనలు ఆసక్తి కరంగా మారాయి. రుషికొండ భవనాల వినియోగం పైన ప్రముఖ సంస్థలు కీలక ప్రతిపాదనలు చేసాయి. పర్యాటక ప్రాంతంగా, అద్భుత ఆతిథ్య కేంద్రాలుగా, పర్యాటక ప్రాంతంగా, విలాసవంతమైన బీచ్ (మిగతా 2లో)

### క్రికెటర్ శ్రీచరణికి

# నగదు ప్రోత్సాహకం

**రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్**




**అమరావతి, డిసెంబర్ 17 :**

మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ (మిగతా 2లో)

# ప్రధాని మోడీకి అరుదైన గౌరవం

- ఇతియోపియా దేశ అత్యున్నత పురస్కారం...
- భారత్- ఇతియోపియా దేశం బంధం బలపడేలా సహకరించిన వారికి ఈ పురస్కారం..
- ఆ దేశ ప్రధాని డా..అలీ అహ్మద్ అబీ చేతుల మీదుగా మోడీకి అందజేత..
- ఇతియోపియాకు వెళ్లే ముందు జోర్డాన్‌లో పర్యటించిన మోదీ..
- జోర్డాన్, భారత్ ద్విపాక్షిక వాణిజ్య బంధాన్ని బలోపేతం చేస్తాం..మోడీ

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 17 :**

భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆదేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా (మిగతా 2లో)



### సచివాలయం శాఖ ఇక నుంచీ

# స్వర్ణ గ్రామం శాఖ

**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం**

**అమరావతి, డిసెంబర్ 17 :**



ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయ వ్యవస్థలో మార్పులు తెచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మరో అడుగు వేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో వార్డు - గ్రామ సచివాలయాల ద్వారా సేవల అంశం పైన చర్చ జరిగింది. ఆ సమయంలో వాట్సప్ గవర్నెన్స్ వినియోగం పైన సచివాలయాల ద్వారా సంబంధిత వార్డుల్లోని వారికి అవగాహన పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. అదే సమయంలో సచివాలయాలకు సంబంధించి కీలక ప్రకటన చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయాల పేరు మార్పు పైన స్పష్టత ఇచ్చారు. రెండు రోజుల కలెక్టర్ల సదస్సులో భాగంగా సచివాలయ వ్యవస్థ పైన చర్చకు వచ్చింది. ఆ సందర్భంలో సీఎం సచివాలయాల శాఖ పేరు మార్చుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఇక నుంచి స్వర్ణగ్రామం శాఖగా మార్చాలని నిర్ణయించారు. సచివాలయాల పేర్లను సైతం మార్పు చేయనున్నారు. గ్రామ సచివాలయాల పేరును 'విజన్ యూనిట్స్'గా మారుస్తున్నట్లుగా గతంలోనే ప్రకటించారు. ఇక నుంచి ఈ యూనిట్లు ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందించే కేంద్రాలుగా రూపొందుతాయని వెల్లడించారు. కాగా, రాష్ట్రంలో ప్రస్తుతం 13,326 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయి. ఈ మార్పు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా (మిగతా 2లో)

### గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల

# హాజరుపై ఆగ్రహం

**వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడం దారుణం**

**దీనిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్న సిఎం చంద్రబాబు**



**అమరావతి, డిసెంబర్ 17 :**

జిల్లా కలెక్టర్ల సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై సీఎం చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడంపై మండిపడ్డారు. దీనిని ఎవ్వరూ అలసుగా తీసుకోవడానికి వీలు లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రతి ఒక్కరి అటెండెన్స్ తన వద్ద ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక గంట రాలేదు, ఒక రోజు రాలేదు.. అత్యవసరం అయితే ఓకే అని తెలిపారు. ఫీల్డ్ విజిట్‌కి వెళ్లితే ఆ విషయాన్ని ముందుగా కార్యాలయ సిబ్బందికి తెలియ జేయాల్సి ఉందన్నారు. అలవాటుగా విధులకు రాకుండా ఎవరు ఉంటున్నారో (మిగతా 2లో)

### హైదరాబాద్‌కు చేరుకున్న

# రాష్ట్రపతి ద్రౌపది

**స్వాగతం పలికిన రాష్ట్ర గవర్నర్, డిప్యూటి సిఎం**

**శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి**



**హైదరాబాద్, డిసెంబర్ 17 :**

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ (మిగతా 2లో)

# ప్రగతి దిశగా




(మొదటి పేజి (తరువాయి)

జీఎస్డీపీ పెరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 5వ కలెక్టర్ల సమావేశం కొనసాగుతోంది. వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్ధ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు. దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# మాకప్పజెప్పండి

(మొదటి పేజి (తరువాయి)



విల్లాలుగా చక్కని మ్యూజియంతో అలరారేలా తిరిగి తీర్చిదిద్దేందుకు ప్రముఖ హెూటల్, హాస్పిటాలిటీ సంస్థలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాయి. తమకు అవకాశం కల్పిస్తే ఆ ప్రతిపాదనలకు చక్కటి రూపకల్పన చేస్తామని పేర్కొన్నాయి. టాటా ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఐహెచ్‌సీఎల్ గ్రూపు, ఎట్మాస్పియర్ కోర్ హాస్పిటాలిటీ గ్రూపు, ద లీలా (ప్యాలెస్‌లు, హెూటళ్లు, రిసార్టుల గ్రూపు), హెచ్ఈఐ (హెూటల్స్ అండ్ రిసార్ట్స్ గ్రూపు) వాటి సామర్థ్యాలను వివరిస్తూ ప్రతిపాదనలు సమర్పించాయి. ఐహెచ్? సీఎల్?- టాటా ఎంటర్?ప్రైజెస్?ఈతకొలనుల సహా విల్లాలు, స్పా, యోగా సెంటర్లుగా సూచనలు చేసింది. మాడ్యులర్ సమావేశ మందిరం, భోజన హాళ్లు కోసం కన్వెన్షన్ బ్లాక్ (కళింగ) ఏర్పాటు చేయనున్నారు. సమావేశాల నిర్వహణ, ఇతర ప్రజా అవసరాలకు వీలుగా క్లబ్?హౌస్?నిర్మించనున్నారు. దీనిలో స్పా, యోగా డెక్, జిమ్, మినీ థియేటర్, ఎఫ్అండ్‌బీ ఔట్‌లెట్లు నిర్మాణాలు. బ్లాక్-1 లో ఆర్ట్ గ్యాలరీలు, హస్తకళల మార్కెట్, క్రాఫ్ట్ స్టూడియోలు, ఉత్సవాలు, ఎగ్జిబిషన్ల నిర్వహణకు బహుళ ప్రయోజన హాళ్లు ప్రతిపాదించారు. అదే విధంగ బ్లాక్-2 లో చరిత్రకు సంబంధించిన ఆర్కైవ్‌లు, నేచురల్ హిస్టరీ గ్యాలరీలు, రొటేటింగ్ ఎగ్జిబిషన్ల ఏర్పాటుకు అనువుగా మలచడంపైన ప్రతిపాదనలు చేసారు. అదే విధంగా సూర్యవనం, చంద్రవనం, తారావనం వంటి గార్డెన్లు, ఎదురుగా ఉన్న తీరాన్ని చూస్తుండే విధంగా ఒలింపిక్ సైజు ఇన్ఫినిటీ పూల్ ఏర్పాటు చేయడం పైన సూచనలు చేసారు. ఇక.. తొమ్మిది ఎకరాల స్థలంలో 200-250 స్టాండర్డ్, డీలక్స్ గదులు, సహా విల్లాలు, ఈత కొలనులు ఏర్పాటు చేయవచ్చని సూచించారు. లాబీ, ఎఫ్అండ్‌బీ ఔట్‌లెట్లు, స్పా, ఫిట్‌నెస్, స్విమ్మింగ్ పూల్, భోజన మందిరాలు ఏర్పాటు పైన ప్రతిపాద చేసారు. సీఆర్‌జడ్ నిబంధనలకు వర్తించే స్థలాలు అనుమతులు ప్రభుత్వం ఇవ్వటంతో పాటుగ నేరుగా బీచ్‌కు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. చుట్టూ ప్రభుత్వ స్థలం సుందరీకరణ, రిక్రియేషన్ ఇతర కార్యకలాపాల నిర్వహణకు వెసులుబాటు ఇవ్వాలని కోరాయి. మొత్తం 1,517 ప్రతిపాదనలు అందాయి. దీంతో.. త్వరలోనే రుషికొండ భవనం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా నిర్ణయం జరిగే అవకాశం కనిపిస్తోంది.

# ఏ ఎన్ ఆర్ కాలేజీకి నాగార్జున విరాళం



**విజయవాడ, డిసెంబర్ 17 :**

ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుపున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హాజరుపై ఆగ్రహం



(మొదటి పేజి (తరువాయి)

వారిని గైడ్ చేయాల్సి ఉందని చెప్పారు. అప్పటికి వారు సెట్ కాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. అలవాటుగా మారితే చూస్తే ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. వారి అటెండెన్స్‌ను పర్యవేక్షించాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. మనం ఏ పనిచేస్తున్నా వివరాలు సమగ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. అనుకున్న సమయానికి లక్ష్యాలు నెరవేరేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. పలు అంశాలపై కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. నిరంతరం నేర్చుకునే పనిలోనే ఉండాలి. మంచి ఆలోచన ఎవరు ఇచ్చినా స్వీకరిద్దాం. చేసే పనిలో బాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. మెరుగైన ఫలితాలు వచ్చే వాటికి ప్రాధాన్యత ఇస్తున్నా. నిర్దేశిరచిన లక్ష్యాలకు అనుగుణంగా ఎలా పనిచేస్తున్నాం అనేది ముఖ్యం. మనం చేసే పని వల్ల ప్రజలు మనతో కలిసి వస్తున్నారా? లేదా? అనేది గమనించాలి. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కోర్టు కేసులను దాటుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంతకుముందు డీఎస్సీ పెట్టాం.. దానికి కూడా ఇలాగే గందరగోళం సృష్టించారు. బాధ్యత కలిగిన ప్రభుత్వమంటే అధికారాలు దుర్వినియోగం కాదు.. సద్వినియోగం కావాలి. అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. ఇకపోతే పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయాలని దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ.. దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్న సీఎం.. దీనిని తిరిగి గేరప్ చేసి అగ్ర స్థానానికి చేర్చాలని అన్నారు. రూ.70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఆయా శాఖలకు చెందిన ప్రగతిపై ఉన్నతాధికారులు ప్రజంటేషన్లు ఇచ్చారు

# కేంద్ర పథకాలపై దృష్టి పెట్టండి

## ప్రాయోజిత పథకాల్లో వెనకబాటు సరికాదు

## నిధులను సకాలంలో వినియోగించాలి

## అధికారులు, మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం




**అమరావతి, డిసెంబర్ 17 :**

:కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అన్నారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15వ తేదీ నాటికి ఖర్చు పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు. సమగ్ర శిక్షా పథకం కింద రూ.1363 కోట్లకు రూ.1259 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పెండింగులో ఉన్న నిధులను కూడా త్వరితగతిన ఖర్చు పెడతామని మంత్రి లోకేష్ చెప్పారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిసి రూ.1200 కోట్లు అడిగామని సీఎంకు లోకేష్ వివరించారు . పీఎంఏవై-అర్బన్ నిధులు ఖర్చు పెట్టే అంశాన్ని పర్యవేక్షించాలనని మంత్రి కొలుసు పార్థసారధిని సీఎం ఆదేశించారు. గతంలో విజిలెన్స్ విచారణ కారణంగా పనులు నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలకు వెసులుబాటు కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. తద్వారా పీఎంఏవై -అర్బన్ ఇళ్లకు మరింతగా ఖర్చు పెట్టే అవకాశం ఉంటుందన్నారు. 'వివిధ సీఎస్ఎస్ పథకాల ద్వారా రూ. 24,513 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా రూ. 6,252 కోట్ల నిధులు ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వ శాఖలు కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకోవటంలో ఎందుకు వెనుకపడుతున్నాయని ప్రశ్నించారు. ఏడాది చివరిలో కేంద్రంలోని వివిధ శాఖల వద్ద నిధులు ఉండిపోతున్నాయి. వాటిని సమర్థంగా వినియోగించుకోవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్‌లో కేవలం 38 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఏంటీ? జనవరి నాటికి పీఎంఏవై అర్బన్‌లో 75 శాతం నిధులు ఖర్చు చేస్తే అదనంగా కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ నిధులను త్వరితగతిన ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలి. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు, రాష్ట్ర కృషీ వికాస్ యోజన కింద కూడా త్వరితగతిన నిధులు వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన మిగతా నిధులను కూడా కేంద్రం నుంచి సాధించే అవకాశం ఉంటుంది. నిధులు లేక ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర పథకాల్లో ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడమేంటీ..? ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం కేటాయించిన రూ.24,513 కోట్లు ఖర్చు చేయాల్సిందే. కేంద్ర నిధులు ఖర్చు చేస్తే మరో రూ.5 నుంచి 6 వేల కోట్లు అదనంగా తెచ్చుకుందాం. ఈ ఏడాది కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రూ. 30 వేల కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. కేంద్రంలోని సంబంధిత మంత్రులతో టచ్ లోకి వెళ్లండి. బడ్జెట్ ప్రిపరేషన్ సమయంలోనే కలిస్తే ఏపీకి అదనంగా నిధులు సాధించుకునే అవకాశం ఉంటుంది. ఈ నెలలోనే బ్జడెట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలూ తయారీ మొదలు పెడతాయన్నారు. 63 వేల ప్రభుత్వ ఖాతాలు ఇన్ యాక్టివ్‌గా ఉన్నాయి. ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాల్లో రూ.155 కోట్ల మేర నిధులు బ్యాంకుల్లో ఉండిపోయాయి. ఆ నిధులను విత్ డ్రా చేయించండి. బ్యాంకుల్లో ఉండిపోయిన నిధులకు సింపుల్ వడ్డీ అయినా వచ్చేలా చూడండి. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఆడిట్స్ త్వరలోనే పూర్తి కావాలి.' అని మంత్రులకు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# మీ ప్రజాస్వామ్యం అభినందనీయం

## సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుందిఇథియోపియా పార్లమెంటులో మోడీ ప్రసంగం

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 17 :**

ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ



రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని మోదీ తెలిపారు.

# క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహం

(మొదటి పేజి (తరువాయి)

స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడాశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మోడీ ప్రధానికి అరుదైన గౌరవం

(మొదటి పేజి (తరువాయి)

చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ది పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఇక నుంచీ స్వర్ణ గ్రామం శాఖ

(మొదటి పేజి (తరువాయి)

వచ్చిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047'కు అనుగుణంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు గ్రామ సచివాలయాలను మరింత ఎఫెక్టివ్‌గా మార్చాల్సి ఉందని.. చంద్రబాబు భావిస్తున్నారు. ఇక నుంచి వీటిని 'విజన్ యూనిట్స్'గా పిలుస్తామని.. ఇవి ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా, గ్రామీణ వికాసానికి విజనరీ ప్లాన్‌లు రూపొందించే యూనిట్లుగా పనిచేయాలని సూచించారు. కాగా, కలెక్టర్ల సదస్సులోనూ సచివాలయాల నుంచి అందుతున్న సేవలు.. రియల్ టైం మానిటరింగ్ పైన కొన్ని సూచనలు చేసారు. వాలంటీర్ల వ్యవస్థ లేకపోవటంతో ఇప్పుడు పంపిణీ వ్యవస్థ సైతం సచివాలయ ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. ప్రతీ నెలా పెన్షన్ పంపిణీ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సచివాలయాల ఉద్యోగుల సర్దుబాటు.. విధుల విషయంలోనూ నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు పేరు మార్పు పైన సీఎం చంద్రబాబు అధికారికంగా వెల్లడించారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



(మొదటి పేజి (తరువాయి)

కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# ఇన్నోవా కారు బీభత్సం

## ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్, డిసెంబర్ 17 :**

నగరంలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఒకరు మరణించగా, తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వేదంగా దూసుకొచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి దుర్గానగర్ వద్ద ఓ షెడ్డులోకి దూసుకెళ్లిది. దీంతో అందులో నిద్రిస్తున్న వారిపైనుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో దీపక్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తండ్రి ప్రభుమహరాజ్ (60), సత్తునాథ్ (27) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఉస్మానియా దవాఖానకు తరలించారు. బాధితులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. శంషాబాద్ నుంచి సంతోశ్‌నగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వెల్లడించారు.



రైతు శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న జెడిఎ ఉమామహేశ్వరమ్మ

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గుత్తి, డిసెంబర్ 17:**
రైతులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి మరియు పండ్ల తోటల పెంపకానికి అన్వయించుకొని అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పిలుపునిచ్చారు. బుధవారం గుత్తి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం నందు జరిగిన రైతు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుత్తి ఏవో ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జెడిఎ ఉమామహేశ్వరమ్మ తో పాటు ఏ డి ఏ వెంకట్ రాముడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగతం చేసుకుని అధిక దిగుబడులు సాధించేందుకు అవగాహన పెంపొందించుకోవాలన్నారు ప్రభుత్వం ఇప్పటికే రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ ధరలతో అందిస్తుందని వారు గుర్తు చేశారు. అందులో భాగంగానే వివిధ సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు కిషోర్ రెడ్డి శశికళ తోపాటు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.


ఆవులెన్న గ్రామంలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాలను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డిఇ మహమ్మద్ రసూల్

# పంచాయతీ భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

*పంచాయతీరాజ్ డిఇ మహమ్మద్ రసూల్..*

**బెళుగుప్ప, డిసెంబర్ 17:**
బెళుగుప్ప మండలంలోని వివిధ పంచాయతీలలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ డిఇ మహమ్మద్ రసూల్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని నక్కలపల్లి, రమినేపల్లి ఆవులెన్న గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాలను మండల పంచాయతీ రాజ్ ఏఇ పరుశురాం తో కలసి పరిశీలించారు. పంచాయతీ భవన నిర్మాణాలకు ప్రభుత్వము 32 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, నిర్మాణాలను వేగవంతం చేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత మండల అధికారులకు, గుత్తేదారులకు సూచించారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన గుత్తి రైల్వే ఉద్యోగి కృష్ణ

**గుత్తి, డిసెంబర్ 17:**
రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో గుత్తి రైల్వే ఉద్యోగి ఎస్ఎన్ కృష్ణ అత్యధిక ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈనెల 13, 14 తారీకుల్లో బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి మొత్తం 800 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. వారిలో గుత్తికి చెందిన ఎస్ ఎన్ కృష్ణ అత్యధిక ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడను సాధించారు అందులో భాగంగానే గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కోట హై స్కూల్‌లో పనిచేస్తున్న మరో ఉపాధ్యాయుడు షేక్ హాజీ మాలంగ్ ఐదు కిలోమీటర్ల నడకలోఅత్యంత ప్రతిభ కనబరిచి పోటీలలో సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. వీరితో పాటుగా అనంతపురం జిల్లా నుండి పోటీల్లో పాల్గొన్న అనేక మంది క్రీడాకారుల్లో దాదాపు 22 మంది క్రీడాకారులు గోల్డ్ మెడల్ సాధించగా మిగిలిన వారు సిల్వర్ ఇతర బడాల్సిన సాధించి అనంతపురం జిల్లా కీర్తి ప్రతిష్టలను క్రీడారంగంలో ఇమిడి%శీ%ప చేసినట్లు జిల్లా క్రీడాకారులు పేర్కొంటున్నారు.


గోల్డ్ మెడల్ సాధించిన కృష్ణ



సిల్వర్ మెడల్ సాధించిన షేక్ హాజీ

# 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి

*మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.2 వేల ప్రోత్సాహకం..*
*వందరోజుల కార్యక్రమం అమలు స్పెషల్ ఆఫీసర్,*
*మండల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ..*

**బెళుగుప్ప, డిసెంబర్ 17:**
10వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని 10 వ తరగతి వందరోజుల కార్యక్రమం అమలు స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ తిర్కొన్నారు. బుధవారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 10వ తరగతి విద్యార్థుల కోసం వందరోజుల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ 2 హరికృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి, పదవ తరగతి వందరోజుల కార్యక్రమం ప్రణాళిక స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వందరోజుల ప్రణాళిక కార్యక్రమం లో జరిగే అంశాల గురించి తెలుసుకొని పదవ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని చెప్పడం జరిగింది బెలుగుప్ప ఉన్నత పాఠశాల లో 10వ తరగతిలో తరగతి మొదటి స్థానం వచ్చిన విద్యార్థులకు 2 వేలు ప్రోత్సాహక బహుమతిని ఇస్తానని విద్యార్థులను ప్రోత్సహించారు. తర్వాత ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో వంద రోజుల కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందిస్తూ, కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత అయ్యేవిధంగా కృషి చేయాలని తెలియజేయడం జరిగింది మండల విద్యాశాఖ అధికారి 2 హరికృష్ణ మాట్లాడుతూ రౌండ్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని దాన్ని మెరుగుపరుచుకుని 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణ సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న 100 రోజుల కార్యక్రమం ప్రత్యేక అధికారి ఎంపీడీవో లక్ష్మీనారాయణ

# హెల్మెట్ ధారణపై అవగాహన బైకు ర్యాలీ

**తాడిపత్రి, డిసెంబర్ 17:**
జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం తాడిపత్రి పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాలలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధారణపై బైకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. ర్యాలీల సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తలకు గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్ లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయారన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన బైకు అవగాహన ర్యాలీ తాడిపత్రి రూరల్ యూపీఎస్ నుంచి ప్రారంభమై అశోక్ పిల్లర్ వరకు కొనసాగి, తిరిగి తాడిపత్రి రూరల్ యూపీఎస్ వద్ద ముగిసింది. ఈ అవగాహన ర్యాలీలో రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి, అర్బన్ సీఐ ఆరోహన్ రావు, ఎస్ఐలు ధరణి, ఎంవీఐ రాజగోపాల్, ద్విచక్ర వాహన షోరూములైన రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్, హెూండా, హీరో, సుజుకి షోరూముల మేనేజర్లు, సిబ్బంది, అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.



హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ బ్యానర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం


తాడిపత్రిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ పంపిణీ

**బెళుగుప్ప, డిసెంబర్ 17:**
బెళుగుప్ప మండలంలోని వివిధ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మోడల్ పేపర్లు మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు. బుధవారం ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అర్జున్, గౌరవ అధ్యక్షులు యు. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉచితంగా 10 విద్యార్థులకు మెటీరియల్ ను అందించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 2 హరికృష్ణ,బెళుగుప్ప హై స్కూల్ హెచ్ఎం వెంకటప్రసాద్ హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మిత్రులు పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్రస్తుతం మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అర్జున్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా యూటీఎఫ్ మోడల్ పేపర్లను ఉచితంగా అందించామని గుర్తు చేశారు. ఈ సంవత్సరం మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సుమారు 400 మందికి 32 వేల రూపాయలు విలువ చేసే ఎస్ ఎస్ సి మోడల్ పేపర్లను దాతలు ఉపాధ్యాయ మిత్రులు ఓబుళపతి, శివరుద్రప్ప, మహమ్మద్ రఫీ,మారుతీ ప్రసాద్ సహకారంతో ఇవ్వడం స్ఫూర్తిదాయకమని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ను బాగా సద్వినియోగం చేసుకోవాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అర్జున్, గౌరవ అధ్యక్షులు యు. శ్రీనివాసులు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఓబుళపతి, ఉపాధ్యాయులు ఓబుళపతి శివ రుద్రప్ప మహమ్మద్ రఫీ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు యు. శ్రీనివాసులు


పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా మెటీరియల్ అందజేస్తున్న యుటిఎఫ్ జిల్లా నాయకులు యు.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి అర్జున్

# రాయల చెరువులో రెండు కొండచిలువలు పట్టివేత

**యాడికి. డిసెంబర్ 17 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం గుత్తి–తాడిపత్రి జాతీయ రహదారి సమీపంలో పైపుల దుకాణం భాస్కర్ నాయుడు గోడౌన్ వద్ద బుధవారం రెండు కొండచిలువ పాములు ఉన్నాయన్న సమాచారం అందడంతో అటవీశాఖ అధికారులు హుటాహుటిన తరలివచ్చారు. గోడౌన్ సమీప ముళ్ల పొదలు తొలగిస్తుండగా గమనించిన కూలీలు తమ యజమానికి చెప్పారు. దీంతో ఆయన అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీ శాఖ అధికారి నారపరెడ్డి సిబ్బంది చంద్రశేఖర్ , ప్రవీణ్ కుమార్ సహకారంతో. రెస్క్యూ టీం లీడర్ నాగ సురేష్ కుమార్ సహాయకులు ఓబుల రాజు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కొండచిలువలను పట్టుకున్నారు. అనంతరం వాటిని అడవిలో వదలనున్నట్లు వారు తెలిపారు. ఈ పాములను చూచుటకు ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.




రాయల చెరువులో రెండు పెద్ద కొండచిలువలను పట్టుకున్న సంచిలో వేసుకుంటున్న ఫారెస్ట్ అధికారులు

# 22న సపోస్ క్రిస్మస్ వేడుకలు

**తాడిపత్రి, డిసెంబర్ 17:**
జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈనెల 22న ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సపోస్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ తెలిపారు. క్రైస్తవ సోదరి, సోదరులకు జేసీ కుటుంబం తరుపున ఎమ్మెల్యే శుభాభివందనములు తెలిపారు. గత 40 సంవత్సరాల నుండి మా కుటుంబంపై మీరు చూపిస్తున్న ఆధరాభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు. క్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరితో కలసి మా కుటుంబం క్రీస్తు జన్మదిన వేడుకలను జరుపుకొనుటకు వీలుగా ఈనెల 22న సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దైవ వర్తమానికులు ముఖ్య ప్రసంగీకులు సువా. జోయెల్ ఎన్ బాబ్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీస్తు జనన సందేశమును అందించెదరని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమములు కలవని, తదుపరి తాము అందించే చేస్తున్నామని ప్రేమ విందును స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరీ, సోదరులందరూ పాల్గొనాలని కోరారు.



**పాస్టర్లకి క్రిస్మస్ కానుకలు..**
పట్టణంలోని 50 మంది పాస్టర్లకి క్రిస్మస్‌నుకలను జేసీ కుటుంబం తరపున అందించారు. పాస్టర్లుకి ఒక డ్రెస్సును టీడీపీ కౌన్సిలర్ విజయ్ కుమార్, బింగి ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, పాస్టర్స్ రఘునాథ్ శెట్టి, యోషేబ్, సామియేల్, ప్రకాష్, రఘు, క్రైస్తవ సంఘం నాయకులు పావురాల శీనా, జాన్సన్, వినోద్ పాల్గొన్నారు.


పాస్టర్లకు కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి


ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నరేష్

# తుగ్గలి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నరేష్

**తాడిపత్రి, డిసెంబర్17:**
తాడిపత్రి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన నరేష్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. 2022లో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ఎస్సై ఫలితాలలో ఎంపిక అవ్వడమే కాకుండా, 2023లో ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన ఎస్సై ఫలితాలలో ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం వద్దని ఏపీలోనే విధులు నిర్వహిస్తానన్నారు. అనంతపురం పిటిసి కళాశాలలో ట్రైనింగ్ అనంతరం కర్నూలు జిల్లా తుగ్గలిలో ఎస్సైగా నరేష్ బాధ్యతలు చేపట్టారు.


ఆవులెన్నలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డిఇ మహమ్మద్ రసూల్

# పంచాయతీ భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

*పంచాయతీరాజ్ డిఇ మహమ్మద్ రసూల్..*

**బెళుగుప్ప, డిసెంబర్ 17:**
బెళుగుప్ప మండలంలోని వివిధ పంచాయతీలలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ డిఇ మహమ్మద్ రసూల్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని నక్కలపల్లి, రమినేపల్లి ఆవులెన్న గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాలను మండల పంచాయతీ రాజ్ ఏఇ పరుశురాం తో కలసి పరిశీలించారు. పంచాయతీ భవన నిర్మాణాలకు ప్రభుత్వము 32 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, నిర్మాణాలను వేగవంతం చేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత మండల అధికారులకు, గుత్తేదారులకు సూచించారు.


యాడికి తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఆర్డిఓ ప్రత్యేక సమావేశం

# రెవెన్యూ అధికారులతో ఆర్డిఓ ప్రత్యేక సమావేశం

**యాడికి డిసెంబర్ 17 :**
యాడికి మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం నందు బుధవారం గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పీజీ ఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేకంగా మాట్లాడారు. కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు మరియు గ్రామ సర్వేయర్ లతో సమావేశం నిర్వహించి పి జి ఆర్ ఎస్ అర్జీలపై క్షుణ్ణంగా విచారణ జారీపీ నివేదికలు సమర్పించ వలేనని ఆదేశించారు. యాడికి మండలం నుండి జిల్లా ప్రజావేదికకు దరఖాస్తులు చాలా వస్తున్నాయని మీరు సక్రమముగా చేస్తే ఈ దరఖాస్తులు రావని వీఆర్వోలు. సర్వేర్లు పరిశీలించి ప్రజల నుండి తిరిగి దరఖాస్తులు రానీయకుండా సమస్య పరిష్కరించాలని వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్. తహసిల్దార్ ప్రతాపరెడ్డి. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు. ఆర్ ఐ కిష్టప్ప. గ్రామ రెవెన్యూ అధికారులు. సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడిపైకి లారీ ఎక్కించిన డ్రైవర్

**యాడికి. డిసెంబర్ 17 :**
యాడికి మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో మంగళవారం ఎన్ హెచ్ –67 జాతీయ రహదారి పక్కన ఉన్న హెూటల్ వద్ద ఓ వృద్ధుడి పైకి డ్రైవర్ లారీ ఎక్కించారు. ాయలచెరువు గ్రామానికి చెందిన ఆదినారాయణ టిఫిన్ కోసం హెూటల్‌లోకి వెళ్తుండగా డ్రైవర్ లారీని రివర్స్ తీసుకుంటూ వెనుక ఉన్న ఆదినారాయణను గమనించకుండా కాల మీదకు పోనిచ్చాడు. దీంతో ఆదినారాయణకు రెండు కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే కుటుంబంలో అతను చికిత్స కొరకు అనంతపురంలోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చేర్పించినారు. వ్యక్తి మనమడు జగదీష్ యొక్క ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.


గాయపడిన ఆదినారాయణ



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పిటిసి ఉమేష్

## సీనియర్ టిడిపి నాయకులు అంజినప్ప మృతి

### జడ్పీటీసీ ఉమేష్ నివాళులు..

**అగళి, డిసెంబర్ 17 :**
అగళి పంచాయతీ సీనియర్ టిడిపి నాయకులు మాజీ వాటర్‌మెన్ బోయ అంజినప్ప గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉంటూ బుధవారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకొన్న జడ్పీటీసీ ఉమేష్ మృతుని ఇంటికి వెళ్లి భౌతికయానికి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అంజినప్ప మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఈసందర్భంగా మృతుని కుటుంబాన్ని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మేము కూడా అండగా ఉంటామని భరోసా కల్పించి జడ్పీటీసీ ఉమేష్ తన వంతు ఆర్థిక సాయం అందజేశారు.



దాణా పంపిణీలో పాల్గొన్న జడ్పిటిసి ఉమేష్,ఎంపీపీ రేణుక కామరాజ్

## పశువైద్యశాలలో దాణా పంపిణీ

### జడ్పీటీసీ ఉమేష్ ..

**అగళి, డిసెంబర్ 17:**
స్థానిక పశువైద్యశాలలో జెడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో పాడి రైతులకు పశువుల దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం సబ్సిడీ తో పాడి పశువులకు దాణాను పంపిణీ చేస్తుందన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటి ఉమేష్, కన్వీనర్ డి తిప్పేస్వామి ఎంపీపీ రేణుక కామరాజు, సీనియర్ నాయకులు రాజగోపాల్, లింగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, పశువైద్యశాల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో సమావేశమైన రెవిన్యూ అధికారులు

## రోళ్లలో రెవిన్యూ గ్రామసభ

**రోళ్ల,డిసెంబర్ 17:**
స్థానిక రెవిన్యూ కార్యాలయం లో బుధవారం రోళ్ల రెవిన్యూ గ్రామ రైతులకు గ్రామసభ నిర్వహించారు. రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్.ఐ. గిరియప్ప పేర్కొన్నారు. గ్రామ సభలో ఆర్.ఐ. గిరియప్ప మాట్లాడుతూ 2024 సంవత్సరం కు ముందు పట్టా భూములకు అగ్రిమెంట్లు రాసుకున్న రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లు రైతులు తదితరులు పాల్గొన్నారు.,



బావిలో తేలిన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

## పాడుబడిన బావిలో గుర్తు తెలియని మృతదేహం

**అగళి, డిసెంబర్ 17 :**
మండల పరిధిలోని ముక్కడం పల్లి గ్రామం సమీపాన కోడిపల్లి చెరువు కట్ట కింద ఉన్న పాడుబడిన బావిలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన కథనం మేరకు ముక్కడంపల్లి గ్రామంలోని రామకృష్ణప్పకు చెందిన వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి పోలీసులు పరిశీలించారు. చీకటిగా ఉండడంతో శవాన్ని బావిలో నుండి బయటకు తీయలేకపోయారు. మృతుడు బోర్లా పడి నల్లరంగు ప్యాంటు,బ్లూ కలర్ డిజైన్ షర్టు ధరించాడని ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే అగళి పోలీస్ స్టేషన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా అదృశ్యమై ఉన్న ఎడల వచ్చి మృతదేహాన్ని గుర్తించి గుర్తుపట్టాలని స్థానిక పోలీసులు తెలియజేశారు

# మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం

### జడ్పిటిసి ఉమేష్..

**అగళి, డిసెంబర్ 17 :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్నఆర్డిటి ఆడిటోరియంలో బుధవారం మండలస్థాయి విజ్ఞాన ప్రదర్శన మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఉమేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఆయన చదువుకుంటున్న రోజులు గుర్తు చేసుకుంటూ ఇలాంటి ప్రదర్శనలు చూడాలంటే ఏ పెద్ద పెద్ద ఎగ్జిబిషన్లకు వెళ్లి చూడాల్సి ఉండేదని ఇప్పుడు స్థానికంగానే చూస్తున్నామని ఈ విజ్ఞాన ప్రదర్శనలో మండలంలోని పల్లెటూరి విద్యార్థులు పాల్గొనడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలోనూ ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలోనూ ఉన్నత ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏపీ మోడల్ స్కూల్, ఇనగలూరు,పి.బ్యాడిగెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ముగ్గురు జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైనారు. వారికి బుక్కపట్నం లో ఈనెల 20 న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేస్తూ మండల స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఎం ఇ ఓ -1 కృష్ణమూర్తి రాజు, ఎంఈఓ - 2 చంద్రశేఖర్ నాయుడు అభినందనలు తెలియజేసి జిల్లా రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ



మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభిస్తున్న జడ్పిటీసీ ఉమేష్, మండల విద్యాధికారులు

కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ విజయకుమారి కేజీబీవీ ఎస్ఓ నాగరత్నమ్మ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ,ఉమేష్ ఎంపీటీసీ తనయుడు నాగోజి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు, సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, సీనియర్ నాయకులు రాజగోపాల్,ఎంఇఓ -1 కృష్ణమూర్తి రాజు,ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మార్సీ సిబ్బంది రవికుమార్ మల్లేష్ లావణ్య,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు 100 మందికి పైగా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారులు. విజ్ఞాన ప్రదర్శనలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్

# ఎమ్మెస్ రాజుకి జిల్లా అధ్యక్ష పదవిపై మైనారిటీల హర్షం

**నల్లమాడ, డిసెంబర్ 17:**
మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్ష పదవిని ఇవ్వడంపై నల్లమాడ మైనారిటీ నాయకులు అబ్దుల్ రఫీ, చాంద్ బాషా, అబ్బాస్ ఖాన్, సలాం ఖాన్, బాబావలిఖాన్ లు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ వాక్చాతుర్యం ఉండి, సామాజిక అవగాహన కలిగిన యువకుడైన ఎమ్మెస్ రాజు కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం మంచి నిర్ణయం అన్నారు. జిల్లాలో అతి తక్కువ సమయంలోనే సేవా భావంతో



ఎమ్మెస్ రాజుతో నల్లమాడ మైనార్టీ నాయకులు



ఎమ్మెస్ రాజుతో నల్లమాడ మైనార్టీ నాయకుడు అబ్దుల్ రఫీ

పాటు, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతోపాటు వారి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్న వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారన్నారు. అలాంటి వ్యక్తికి జిల్లా పగ్గాలు కట్టబెట్టడంపై ప్రియతమ నాయకులు చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలకు తమ నాయకుడు చంద్రబాబు అవకాశం కల్పించడంలో అనునిత్యం ముందుంటారన్నారు. ఎమ్మెస్ రాజు జిల్లా అధ్యక్ష స్థానానికి సరైన వ్యక్తి అని, జిల్లాలో పార్టీ మరింత అభివృద్ధికి కృషి చేస్తారని తమ ఆశిస్తున్నామని వారు వివరించారు.

# మాలధారులకు అయ్యప్ప ప్రతిమ బహూకరణ

### మండల జడ్పీటీసీ ఉమేష్ ..

**అగళి, డిసెంబర్ 17 :**
మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మాలధరించిన స్వాములకు స్థానిక శంకరేశ్వర స్వామి ఆలయం వద్ద జడ్పిటిసి ఉమేష్ బుధవారం అయ్యప్ప స్వామి ప్రతిమలు బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధరించిన స్వాములకు రోజు పూజలు చేసుకోవడానికి వీలుగా ప్రతిమ ను బహుకరిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి ప్రతిమను బహూకరించడం తో అయ్యప్ప మాలధరించిన స్వాములు జడ్పిటిసి రమేష్ కు అభినందనలు తెలియజేశారు. అయ్యప్ప స్వామి పై జడ్పిటిసి ఉమేష్ కు ఉన్న భక్తికి నిదర్శనం ఇదేనని ఆయనను కొనియాడారు. ఈకార్యక్రమం లో క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, పోస్ట్ రాజు, మారుతి, మాలదరించిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి ప్రతిమ అందజేస్తున్న జడ్పిటిసి ఉమేష్

# అంబేద్కర్ గురుకుల పాఠశాల తనిఖీ

### మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్..

**రోళ్ల, డిసెంబర్ 17 :**
మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామ సమీపంలో గల డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతొ సమావేశం నిర్వహించి ఉపాధ్యాయుల హాజరు విద్యార్థులకు ఎంత వరుకు సిలబస్ చేశారో అడిగి తెలుసుకొన్నారు. అసెస్మెంట్ పరీక్ష తీరును అడిగి తెలుసుకున్నారు అనంతరం వంట సరుకులు,వంట గది శుభ్రత,టాయిలెట్ల నిర్వహణ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక తరగతులకు కొన్ని సబ్జెక్టుల యందు సిలబస్ పూర్తికాలేదని త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. వంట గదిలో ఉన్న ఆహార ధాన్యాల నిల్వలను కూరగాయలను నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు అనంతరం కూరగాయలు పంపిణీ చేసే ఏజెన్సీకి ఫోన్ చేసి నాణ్యతతో కూడిన తాజా కూరగాయలు పంపిణీ చేయాలని సూచించారు కూరగాయలను నిల్వచేసే గదిని పరిశుభ్రముగా ఉంచుకోవాలని తెలియజేశారు అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించి మధ్యాహ్న భోజనం నాణ్యత,రుచిని పరిశీలించి పరిశీలించారు వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు తల్లి దండ్రులు విద్యార్థులకు ఖర్చులకు ఇచ్చే పాకెట్ మనీ



ఉపాధ్యాయులతో సమావేశమైన ఎంఇఓ శ్రీధర్

విద్యార్థులకు ఇవ్వాలని దానిని వినియోగించి దుర్వినియోగం కాకుండా రిజిస్టర్ లో నమోదు చేసి రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలన్నారు అన్ని తరగతిలో అన్ని సబ్జెక్టుల యందు సిలబస్ ను సకాలంలో పూర్తి చేసి సిద్ధంగా ఉంచు కోవాలని విద్యార్థుల యొక్క నోటు పుస్తకాలు,పరీక్ష పేపర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మైలారప్ప ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





వంటవార్పును పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్. స్టాక్ రూమ్ లో సరుకులను తనిఖీ చేస్తున్నా ఎంఇఓ శ్రీధర్



పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

## బత్తలపల్లిలో 21న పల్స్ పోలియో

**బత్తలపల్లి, డిసెంబర్ 17:**
బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా గ్రామ ప్రజలందరూ వినియోగించు కోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు అరుణ్ కుమార్, విష్ణువర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండలంలో వున్నా ఆరోగ్య కార్యకర్తలను సమావేశ పరిచి, 21 తారీకున జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమం గురించి వివరించడం జరిగిందని, అలాగే మండలం పరిధిలో 46 కేంద్రాలలోని పల్స్ పోలియో కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం చేయాలని సూచించారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. మండలం లో 3,574 మంది చిన్నారులు ఉన్నారని 21వ తేదీన 100 శాతం టార్గెట్ పూర్తి చేయాలని, గ్రామంలో ఉన్న తల్లిదండ్రులందరూ దయచేసి సహకరించి పిల్లలకు పోలియో చుక్కల కోసం మీ దగ్గరలో ఉన్న బూతులకు తీసుకురావాల్సిందిగా తెలిపారు. ఆరోజున అందుబాటు లో లేనివారికి మిగిలిన రెండు రోజులు అనగా ఈనెల 22, 23 తేదీలలో ఇంటింటికి ఆరోగ్య కార్యకర్తలు వెళ్ళి పోలియో చుక్కలు వేస్తారని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. మండలాన్ని నాలుగు రూట్లగా విభజించామని, మొబైల్ టీం కూడా ఏర్పాటు చేశామని, వాటిని కేటాయించిన సూపర్వైజర్లు పర్యవేక్షించాలన్నారు. అనంతరం పల్స్ పోలియోకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు సిహెచ్ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, హెల్త్ అసిస్టెంట్ డేవిడ్, మారుతి పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.



యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు కె. హరిప్రసాద్

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే.హరిప్రసాద్..

**రోళ్ల, డిసెంబర్ 17 :**
డిసెంబర్ 21న జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లేపాక్షిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే హరి ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగా దినోత్సవం కార్యక్రమానికి ా గురువులు నిక్షిత, శివకుమార్ శిక్షణ ఇచ్చారు. గత కొంతకాలంగా చోళ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ ఆధ్వర్యంలో శిక్షణల ఇస్తున్నారని, దాన్ని కొనసాగిస్తామని యోగా గురు శిక్షకులు నిక్షిత, శివకుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే బుధవారం ప్రాథమిక పాఠశాల చిన్నారులకు యోగా పట్ల అవగాహన కల్పించారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన రవిశంకర్ గురూజీ బాటలో తాము పయనిస్తామని నిక్షిత హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల చేత కొన్ని ఆసనాలు వేయించి యోగ ఆవశ్యకత వివరించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ తాను యోగా గురించి స్వీయ రచన చేసిన యోగ యోగ యోగ మానవ జీవితానికి యోగ , మా నవ జీవితానికి యోగ అందుకే నీవు చేయాలి యోగా అంటూ రాసిన పాట అందరిని ఆకర్షించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత లక్ష్మీదేవి నాగ కల్పన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**అగళి, డిసెంబర్ 17 :**
మండలం పరిధిలోని ఇనగలూరు గ్రామంలో బుధవారం ఇనగలూరు నుంచి హాల్లికేరవరకు 2.8 కిలోమీటర్లు రెండు కోట్ల రూపాయలు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ఏఈ రామాంజనేయులు,డి ఈఈ వెంకటేశులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమానికి అగళి మండల టిడిపి అధ్యక్షులు డి తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, ఇనగలూరు చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు కె.నరసింహప్ప, కాంట్రాక్టర్లు బాల రంగయ్య శ్రీనివాస నాయుడు,ఇనగలూరు గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు శివానంద ఇనగలూరుజడ్.పి.హెచ్.ఎస్ కమిటీ చైర్మన్ యోగేష్ తెదేపా నాయకులు రంగనాథ్. రమేష్,క్యాతప్ప,అంగడి గోవిందప్ప,హనుమంతరాయ,ఇనగలూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



భూమి పూజలో పాల్గొన్న అధికారులు నాయకులు

## ఎస్సై శోభారాణికి ఘన సన్మానం

### మండల టిడిపి నాయకులు..

**అగళి, డిసెంబర్ 17 :**
అగళి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన శోభరాణిని మండల టిడిపి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి పూలమాలలు శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో ప్రశాంతంగా ఉండేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మండలంలో ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు, సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కెఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు




ఎస్సై శోభారాణిని సన్మానించిన మండల నాయకులు



ఎంఈఓ - 1 ఉస్మాన్ బాషాకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

## ఉర్దూ పాఠశాలల స్థాయి పెంచాలి

**ఏఐవైఎఫ్ వినతి ..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 17 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఉన్న ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు పెంచాలని బుధవారం పెద్దకడబూరులో మండల విద్యాధికారి ఉస్మాన్ బాషాకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో 8వ తరగతి వరకు ఉందన్నారు. విద్యార్థులు పై తరగతులు చదవాలంటే పట్టణాలకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో పట్టణాలకు వెళ్లలేక చదువులు మధ్యలోనే ఆపి వేస్తున్నారన్నారు. కల్లుకుంట గ్రామంలో 10వ తరగతి వరకు ఏర్పాటు చేస్తే చుట్టూ పక్కల గ్రామాలైన మేకడోణ, చిన్నతుంబళం, పెద్దకడబూరు గ్రామాలకు చెందిన విద్యార్థులు కనీసం పదోతరగతి వరకు చదువుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం ఉర్దూ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రెడ్డి ఇర్ఫాన్ పటేల్, వైస్ చైర్మన్ షేక్ ముక్తార్ అహ్మద్ లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు షేక్ నూర్ అహ్మద్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారమ్మ దేవర

**ఆదోని, డిసెంబర్ 17:**
ఆదోని మండలం గనేకల్ గ్రామంలో వెలిసిన బంగారమ్మ దేవతకు ఘనంగా దేవర నిర్వహించారు. బంగారమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కుంబాలతో ప్రజలు ఊరేగింపుగా వచ్చి నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో దేవర కావడంతో ప్రతి ఇంట్లో కూడా దేవర సందడి కనిపించింది. భక్తులు పెద్ద శాతంలో వచ్చి బంగారమ్మను దర్శించుకుని పూజలు చేశారు.



బంగారమ్మ అవ్వకు పూజలు చేస్తున్న దృశ్యం. పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

## శ్రీ మారికాంబ దేవి కుంభోత్సవాల్లో పాల్గొన్న కౌతాళం టిడిపి నాయకులు

**కౌతాళం, డిసెంబర్ 17:**
మండలంలోని తిప్పలదొడ్డి , కాత్రికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠ రెడ, తిప్పలదొడ్డి గ్రామ సర్పంచ్ మల్లయ్య కాత్రికి గ్రామ నాయకులు నాగరాజు ఆహ్వానం మేరకు కుంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చెన్నబసప్ప సోదరుడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్ శ్రీ మారికాంబ దేవి ని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు, రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తిప్పలదొడ్డి సర్పంచ్ మల్లయ్య , నీలకంఠ రెడ్డి కాత్రికి నాగరాజు మంజునాథ్ అబ్దుల్ రహిమాన్ సిద్దు రాజాబాబు పింజారిబాబు ఈ.ఉమేష్ గౌడ్ కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర , బిజెపి నాయకులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.





మారికాంబ దేవాలయాన్ని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ్. మల్లయ్య మంజునాథ్ రహమాన్ సిద్దు రాజబాబు

## జాతరలో పాల్గొన్న వైకాపా జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి

**కౌతాళం, డిసెంబర్ 17:**
మండలంలోని చిరుతపల్లి, తిప్పలదొడ్డి, కాత్రికి గుడి కంబల్ గ్రామాలలో జరిగిన గ్రామ దేవత జాతర లో వైకాపా జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే పి ఏ వెంకటరామిరెడ్డి కౌతాళం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లాద ఆచారి కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ కౌతాళం మాజీ సర్పంచ్ అవతారం వడ్డే రామ్ చక్కెర తిక్కయ్య ఖలీల్ , వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి



పూజలు చేస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి

## బాల్య వివాహ రహిత సమాజం కోసం కృషి

**ఐసీడీఎస్ సూపర్వైజర్ వయోల ప్రీతి..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 17:**
బాల్య వివాహాల రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వయోల ప్రీతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కె. తిమ్మాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో "బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం"తో బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించి వంద రోజుల జాతీయ ప్రచారంలో బాగంగా విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచారం అంటే 2026 మార్చి 8వ తేది వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాల కారణంగా చిన్న వయస్సులోనే పెళ్లిలు చేసి వారి



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు



విద్యార్థినులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్వైజర్ వయోల ప్రీతి

జీవితాలను అంధకారంలోకి నెట్టుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల్య వివాహాలను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన తీసుకువచ్చి వాటిని నిర్మూలించాలని దృఢసంకల్పంతో ఉందన్నారు. అలాగే బాలికలు గుడచ్, బ్యాడ్ టచ్ను తెలుసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు బాలికల విద్యను ప్రోత్సహించాలని, పాఠశాల స్థాయికే బడి మాన్పించి పెళ్లిళ్లు చేస్తు బరువు తీర్చుకున్నామనుకుంటున్నారని, అలా కాకుండా బాలికలను ఉన్నత చుదువులు చదివిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో బాలురతో సమానంగా బాలికలు రాణిస్తున్నారన్నారు. గ్రామాల్లో బాల్యవివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, అంగన్వాడీ వర్కర్లు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపుగా బయలుదేరిన శ్రీ మారికాంబ విగ్రహాలు. శ్రీ మారికాంబ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## ఘనంగా శ్రీ మారికాంబ కుంభోత్సవం

**కౌతాళం, డిసెంబర్ 17:**
మండలంలోని కాత్రికి నదిచాగి గ్రామంలో గ్రామ దేవర సందర్భంగా శ్రీ మారికాంబ కుంభోత్సవం ఘనంగా నిర్వహించారు. నదిచాగి గ్రామంలో తెల్లవారు జామున అమ్మవారిని పుట్టినిల్లు (అర్చకుల ఇల్లు) నుండి దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా



నదిచాగిలో కుంభాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు



నదిచాగిలో కుంభాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

మహిళలు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. కుంభాలను మహిళలు తలపై పెట్టుకుని మేళతాళ లమధ్య భారీ ఊరేగింపుగా దేవస్థానానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భారీ స్థాయిలో పొట్టేళ్లను అమ్మవారికి బలి ఇచ్చారు. గ్రామ దేవర ఉత్సవాలకు కర్ణాటక, ఆంధ్రా ప్రాంతాలనుండి భారీగా ప్రజలు తరలివచ్చారు .

## జాతరలో పాల్గొన్న టిడిపి నేతలు

**కౌతాళం, డిసెంబర్ 17:**
మండలంలోని నదిచాగి, హాల్వి, గుడికంబాలి, చిరుతపల్లి, కరీణి, తిప్పలదొడ్డి, కాత్రికి, కూబలనూరు గ్రామాలలో జరిగిన గ్రామ దేవత జాతరలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ రెడ్డి ,సతీష్ నాయుడు , టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ మరియు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు , సీనియర్ నాయకులు పట్టాభి, కురువ వీరేష్ సౌద్రి బసవరాజు, ఆది సత్యనారాయణ, శివ చూడి, లక్కే గోవిందు నాగరాజు, మౌనేశ్, రిషి మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



తిప్పలదొడ్డి గ్రామ దేవతను దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు



ఊరేగింపుగా దేవాలయానికి బయలుదేరిన టిడిపి నాయకులు

## రవీంద్ర భారతిలో 'గిజిగాని గూడు' పుస్తకావిష్కరణ

**పెద్దకడబూరు, డిసెంబర్ 17 :**
నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జడ్పీ పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహితీవేత్త, బాలబంధు గద్వాల సోమన్న విరచిత "గిజిగాని గూడు" పుస్తకావిష్కరణ హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో బుధవారం ఘనంగా జరిగింది. కాలిఫోర్నియా వీక్షణం 160వ సాహితీ సమావేశం సందర్భంగా అమెరికా నివాసులు డా. గీతామాధురి, ప్రముఖ తెలుగు నటులు సుబ్బరాయ శర్మ, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ కవి దాస్యం సేనాధిపతి, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ చేతుల మీద పుస్తకావిష్కరణ గావించారు. అనంతరం బహు గ్రంథకర్త గద్వాల సోమన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు, సాదనాల వెంకటస్వామి, డా. రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు. పుస్తక రచయిత గద్వాల సోమన్నను శ్రేయోభిలాషులు, మిత్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



గిజిగాని గూడు - పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



కవి గద్వాల సోమన్నను సన్మానిస్తున్న దృశ్యం. సినీగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్‌కు పుస్తకాన్ని అందజేస్తున్న దృశ్యం

## గుండెపోటుతో రైతు మృతి

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 17:**
ఎమ్మిగనూరు మండలం గుడేకల్ గ్రామంలో రైతు పులికొండ (40) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో ఇంటి వద్దే మృతి చెందాడు. బోయ పులికొండకు భార్య శారదాో పాటు ఒక కుమార్తె శిరీషా (20) ఇద్దరు కుమారులు సిరినాద్ (13),శ్రీరామ్ (10) ఉన్నారు. కుమార్తె శిరీషా వివాహం జరిగింది. కుటుంబ పెద్ద మృతి లోటు తీరనిదని గ్రామ వాసులు కన్నీరు పర్యాంతమయ్యారు. భార్య, పిల్లల ఆర్థనాదాలు చూసి గ్రామ వాసులు, బంధువులు, చ ా వ ం ు ల ు కన్నీటిపర్యాంతరమయ్యారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం పట్ల దిక్కుతోచని స్థితిలో కుటుంబ్బీకులు ఉన్నారు. కుటుంబ్బీకులకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు .



రైతు పులికొండ



విలపిస్తున్న భార్య, పిల్లలు

## చిన్నతుంబళంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**పెద్దకడబూరు, డిసెంబర్ 17 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు సునీల్, అజయ్, దేవరాజు, యువరాజు బుధవారం తెలిపారు. కబడ్డీ పోటీలు ఈ నెల 21 నుంచి 22 తేదీ వరకు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన ప్రథమ జట్టుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రూ. 20,016, ద్వితీయ జట్టుకు వైసీపీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి రూ. 10,016, తృతీయ జట్టుకు వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు యల్లప్ప రూ. 5,016 నగదును అందజేస్తారని తెలిపారు. కావున ఆసక్తి గల జట్లు ఈ నెల 20 తేదీ లోపు రూ. 700 ప్రవేశ రుసుము చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8247870553, 9652086617, 9063832188 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.



కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పుట్టపర్తి, డిసెంబర్ 17 :**
కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు శ్రీదేవి, శ్రీనివాస్, మణిప్రియ, వెంకటరమణ, ప్రముఖ నాయకులు ఆదినారాయణ, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలను జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సెమీ క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరుగుతోంది. ఈ ఉత్సాహభరిత పండుగ వాతావరణం లోని వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. యేసు ప్రభు జీవిత చరిత్ర, ప్రబోధనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. అలాగే యేసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, క్షమ దయాగుణం లాంటి మంచి విషయాలను అందరూ నిత్యజీవితంలో అలవరుచుకోవాలి. ఈ క్రిస్మస్ పండుగ మీ అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషించదగిన విషయం. అన్ని మతాలు అన్ని వర్గాలను ప్రభుత్వం సమదృష్టితో అందరి సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రపంచానికి శాంతి ప్రేమ కరుణా, దయా, క్షమాగుణం, బోధించిన మహనీయుడు యేసుక్రీస్తు. ఆ మహనీయుని ఆశయాలు ఆదర్శాలు అందరికీ మార్గదర్శకం కావాలని పేర్కొన్నారు.

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ సక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా పరంగా కృషి చేస్తోంది. చర్చలు నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, త్రాగు నీరు, టాయిలెట్లు నిర్మాణానికి తమ కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్య ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని చదువుల వైపు పిల్లలను ప్రోత్సహించాలి. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో ఆనందాలను నింపాలని, యేసు ప్రబోధనలను, మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు.





బాధ్యతలు చేపట్టిన సిఐ నాగేష్ బాబు

## సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగేష్ బాబు

**ముద్దనూరు, డిసెంబర్ 17:**
స్థానిక పోలీస్ స్టేషన్‌లో నాగేష్ బాబు సిఐగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాల్పడితే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



జూదరులను అరెస్టు చేసిన పోలీసులు

## నలుగురు జూదరుల అరెస్టు

*రూ.38,000 నగదు స్వాధీనం. .*

**ముద్దనూరు, డిసెంబర్ 17:**
మండల పరిధిలోని కాండ్లోపల్లెలో బుధవారం పోలీసులు నలుగురి జూదరులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 38వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కాండ్లో పల్లెలోని కాలువ సమీపంలో జూదమాడుతున్నారనివిశ్వసనీయ సమాచారం పోలీసులకు రావడంతో వెంటనే సీఐ నాగేష్ బాబు తన సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## సొంతింటి కలకు ప్రభుత్వం సహకారం

*డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..*

**బద్వేల్, డిసెంబర్ 17:**



సొంతింటి కలకు కూటమి ప్రభుత్వం సహకారం అందజేస్తుందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2019 -2024 మధ్యలో వివిధ దశలలో ఆగిపోయిన ఇళ్లు నిర్మాణాలు త్వరితిగతిగా పూర్తి చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ లకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు ఆదివాసీ గిరిజనులకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసిన వారికి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వం బాధ్యతని, ఉమ్మడి కడప జిల్లాలో నీ అన్ని నియోజకవర్గాల ల లో ఆగిపోయిన గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.



కొలవలి ఎస్సీ కాలనీ లో అలముకున్న చీకట్లు

## అంధకారంలో కొలవలి ఎస్సీ కాలనీ ..

*పట్టించుకోని అధికారులు ..*

**ముద్దనూరు, డిసెంబర్ 17:**
మండల పరిధిలో కొలవలి ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలగకపోవడంతో కొన్ని నెలలుగాకాలనీవాసులు అంధకారంలో ఉంటున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. వీధిలైట్లు లేకపోవడంతో సాయంత్రం ఆరు గంటలు దాటిన నుండి బయటకు రావాలంటే పాములు తేళ్లు తిరుగుతూ ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయపడి బయటికి రాలేకపోతున్నామని కాల్ మీ ప్రజలు వాపోతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు వీధిలైట్లు ఎలిగేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇదే విషయాన్ని కొలవలి పంచాయతీ సెక్రటరీ, మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లగా



టిడిపిఅనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

# ఆన్‌లైన్ టికెట్ల జారీపై సమీక్ష సమావేశం

**శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు..**

**శ్రీశైలం, డిసెంబర్ 17 :**
భక్తుల సౌకర్యార్థమై శ్రీశైలం దేవస్థానం అమలు చేస్తున్న ఆన్‌లైన్ విధానాన్ని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షించారు. అన్ని శాఖల అధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తుందనిఆన్‌లైన్ ద్వారా భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం, అతిశీఘ్రదర్శనం రూ. 300ల , శీఘ్రదర్శనం రూ. 150/-ల టికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అలాగే శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకం, ఆర్జిత సామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన 14 ఆర్జితసేవలకు సంబంధించిన సేవాటిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు వసతిని కూడా ముందస్తుగా ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకునే అవకాశం కల్పించబడిందని ఇందుకోసం భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ www.aptemples.ap.gov.in లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ www.srisailadevasthanam.org ని మాత్రమే వినియోగించుకోవాలని
మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009ల ద్వారా కూడా 14 సేవలను అందుబాటులో ఉన్నాయని, శ్రీస్వామి వారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను మరియు ఆర్జితసేవాటిక్కెట్లను పొందవచ్చునని
ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి కూడా ఈ విషయమై భక్తులలో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. దీనివలన భక్తులందరు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానంలో వసతిని పొంది సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనాన్ని చేసుకునే సౌకర్యం కలుగుతుందని, ఉద్యోగులందరు ఆన్‌లైన్ టికెట్ వివరాలను,



సమావేశానికి హాజరైన ఆలయ అధికారులు



మాట్లాడుతున్న శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు

చరవాణిలో స్టేటస్‌గా ఉంచాలన్నారు. దీనివలన విస్తృత ప్రచారం లభిస్తుందన్నారు భక్తులు ఆన్‌లైన్ నందు టికెట్ బుక్ చేసుకున్నవారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు శ్రీశైల క్షేత్ర పవిత్రతను కాపాడే చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలని ముఖ్య భద్రతా అధికారిని ఆదేశించారు. దేవస్థానం టోల్‌గేట్ వద్ద కట్టుదిట్టంగా తనిఖీలను నిర్వహించాలని ముఖ్యభద్రతాధికారిని ఆదేశించారు.
అదేవిధంగా సాధారణ రోజులలో కూడా ఆన్‌లైన్ టికెట్ల సంఖ్యను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను భక్తులు విరివిగా వినియోగించుకోవాలని, నీ ఆర్జితసేవలను మరియు శ్రీస్వామివారి స్పర్శదర్శన టిక్కెట్లను ఆన్‌లైన్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. కాగా ఆర్జితసేవా కర్తలు మరియు స్పర్శదర్శనం టిక్కెట్ పొందిన వారు విధిగా ఆన్‌లైన్ ద్వారా పొందిన టిక్కెట్ ప్రింట్ కాపీని (హార్డ్‌కాపీని) మరియు ఆధార్‌కార్డు నకలును తమవెంట తెచ్చుకోవాలని ఆ న్ లై న్ ద్వారా పొందిన ఆయా టిక్కెట్లను స్కానింగ్ జరిపిన తదుపరి మాత్రమే ఆర్జితసేవాకర్తలను మరియు స్పర్శదర్శనం టిక్కెట్లు పొందిన వారిని అనుమతిస్తామన్నారు. సామాన్య భక్తుల సర్వదర్శనానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను అర్జితసేవలు నిర్దిష్టవేళలలో జరిపించబడుతున్నాయన్నారు. అదేవిధంగా శ్రీ స్వామివారి స్పర్శదర్శనం కూడా నిర్దిష్ట వేళల్లోనే కల్పించబడుతుంది. కాబట్టి ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందిన ఆర్జితసేవాకర్తలకు టిక్కెట్ పై సూచించిన సమయములో మాత్రమే ఆయా ఆర్జితసేవలు జరిపించబడుతాయని పేర్కొన్నారు. సేవాకర్తలు వారిసేవా సమయం కంటే కనీసం 15 నిమిషాలు ముందుగా ఆర్జితసేవా క్యూలైన్ ప్రవేశద్వారం వద్ద రిపోర్టు చేయవలసి వుంటుందన్నారు. అదేవిధంగా స్పర్శదర్శనం టిక్కెట్ పొందిన భక్తులకు కూడా టిక్కెట్టుపై పొందుపర్చబడిన సమయములో మాత్రమే స్పర్శదర్శనం కల్పించబడుతుందన్నారు. భక్తులందరు దేవస్థానం అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను వీలైనంత ఎక్కువగా వినియోగించుకోవాలని కార్యనిర్వహణాధికారి ఎం శ్రీనివాసరావు భక్తులను కోరారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

**దువ్వూరు, డిసెంబర్ 17:**
దువ్వూరు జడ్పీ హైస్కూల్‌లో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఈ.ఓ రమణయ్య హాజరై, విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత మరియు నైపుణ్యాలను పెంపొందించడంలో ఇవి ఎంతగానో దోహదపడతాయని తన ప్రసంగంలో తెలిపారు. జెడ్పిహెచ్‌ఎస్, దువ్వూరు ప్రధానోపాధ్యాయులు, ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను పెంపొందించడానికి ఉపయోగపడతాయని విద్యార్థుల ప్రదర్శనలను చూసి పలువురిని అభినందించారు.
దువ్వూరు మండలానికి చెందిన మొత్తం 8 పాఠశాలలు విద్యార్థులు తమ శాస్త్ర ప్రాజెక్టులతో ఈ శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ తమ ప్రాజెక్టులను స్పష్టంగా మరియు వివరంగా వివరించి, తమ అవగాహనను చక్కగా ప్రదర్శించారు. అదనంగా, జెడ్పిహెచ్‌ఎస్ పుల్లారెడ్డిపేట, కేజీబీవీ మరియు జెడ్పిహెచ్‌ఎస్ దువ్వూరు పాఠశాలల



సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న ఎంఈఓ ఉపాధ్యాయులు

విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు శాస్త్ర ప్రదర్శనను సందర్శించి, శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అఖిల భారతరెడ్డి సంఘంలో పలు పదవుల నియామకం

**రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి..**
**జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి..**

**దువ్వూరు, డిసెంబర్ 17:**
అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా దువ్వూరు మండలం మూడిండ్ల పల్లె గ్రామానికి చెందిన మంచాల సుధాకర్ రెడ్డి , జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా మండలంలోని బల్లకివారిపల్లె గ్రామానికి చెందిన యనమల రవీంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నేలటూరు గ్రామానికి చెందిన పొలిమేర అమర్నాథ్ రెడ్డి లను నియమించిట్లు రాష్ట్ర, జిల్లా ల అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాజశేఖరరెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘములో ఆయా విభాగాల్లో పదవులు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. వీరి నాయకత్వంలో రెడ్డి యువత, మహిళలు ఐక్యంగా ముందుకెళ్లి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డి



సుధాకర్‌రెడ్డి రవీంద్రారెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి


సమాజ ఐక్యమే తమ బలం అని, మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# హాలకూరులో రెవెన్యూ గ్రామసభ

**అమరాపురం, డిసెంబర్ 17:**
గ్రామసభలో చిన్న, సన్నాకారు రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్.ఐ. విన్సెంట్ పాల్ పేర్కొన్నారు. హల్కూర్ గ్రామ సచివాలయంలో గ్రామ సభ వీఆర్వో అమ్మజమ్మ ఆధ్వర్యంలో ప్రారంభమైనది. గ్రామ సభలో ఆర్.ఐ. విన్సెంట్ పాల్ మాట్లాడుతూ 2024 సంవత్సరం కు ముందు పట్టా భూములకు అగ్రిమెంట్లు రాసుకున్న రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గౌరమ్మ,, వీ.ఆర్.ఏ. మంజుల, రంగమ్మ రమేష్, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, కో కన్వీనర్ జయరామప్ప డీలర్ హేమంత రాజు, తెదేపా నాయకులు సీనప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.,




గ్రామ సభలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న అధికారులు




గ్రామసభకు హాజరైన నాయకులు, అధికారులు



పార్టీలో చేరిన కార్యకర్తలతో కూటమి నేతలు

## వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

**రామకుప్పం, డిసెంబర్ 17:**
మండలంలోని కెంచనబల్ల గ్రామపంచాయతీలో వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. బుధవారం పంచాయతీలోని 25 కుటుంబాలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి ఆకర్షితులై పార్టీలో చేరామని కార్యకర్తలు తెలిపారు. కార్యకర్తలకు అండగా నారా లోకేష్ ప్రత్యేక చొరవ, గుర్తింపు తీసుకురావాలని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం చేసి, రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునుస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, ఎంపీపీ సులోచన గుర్రప్ప, క్లిస్టర్ ఇంచార్జ్ లు రవి రెడ్డి, నాగభూషణం, మాజీ సర్పంచులు శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి జయశంకర్, కడ సభ్యుడు రఘు, నేతలు చంద్రశేఖర్ రెడ్డి, ఆదిల్ భాష, సత్తి, శంకరాచలం, కుమార్,



సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న కూటమి నేతలు

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రామకుప్పం, డిసెంబర్ 17:**
రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బాలఓబనపల్లి గ్రామంలో 14 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. గ్రామాల అభివృద్ధికి కడ ద్వారా అవసరమైన నిధులను కేటాయించి పనులను శరవేగంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి కామరాజు నాయక్, ఎంపీపీ, వైస్ ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, జయశంకర్, కడ సభ్యుడు రఘు, క్లస్టర్ ఇంచార్జిలు రవి రెడ్డి ,యూనిట్ ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి, నేతలు నాగభూషణం, బాలకృష్ణ, కుమార్ ,సత్తి, శంకరాచలం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేపడితే కఠిన చర్యలు

*తహసీల్దార్ సంజీవరెడ్డి..*

**దువ్వూరు, డిసెంబర్ 17 :**
మండల కేంద్రమైన దువ్వూరులోని బైపాస్ రోడ్డు సమీపంలో 371/4 సర్వే నెంబర్లు 70 సెంట్లు ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడమైనది అని తహసిల్దార్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వీఆర్వో మునిస్వామి, వీఆర్ఏ సుబ్బమ్మ 371/4 సర్వే నెంబర్లు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిలో ఇతరులు అక్రమ కట్టడాలు కడుతున్నారని బోర్డు ఏర్పాటు చేశామని ని తెలిపారు.



'ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

## ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు శుభాకాంక్షలు

*జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, చంచల బాబు యాదవ్ ..*

**ఉదయగిరి, డిసెంబర్ 17:**
నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా శాసనమండలి సభ్యులు,జిల్లా సీనియర్ నాయకులు, బలహీన వర్గాల నాయకులు బీద రవిచంద్ర యాదవ్‌ను నియమించినందుకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర టిడిపిలో అనేక సేవలు చేసిన అనుభవం ఉన్నందున జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా నిర్వహించగలరని ముఖ్యంగా నాయకులను సమన్వయం చేస్తూ తెలుగుదేశం పార్టీని జిల్లాలో అగ్రస్థానంగా నిలుపుతారని అన్నారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, చంచల బాబు యాదవ్


జాతీయ పెన్షన్ల దినోత్సవం నిర్వహిస్తున్న అసోసియేషన్ నాయకులు

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం

**గుత్తి, డిసెంబర్ 17:**
పట్టణంలోని పెన్షన ర్స్ భవనము నందు బుధవారం జాతీయ పెన్షన ర్స్ దినోత్సవం ప్రెసిడెంట్ అబు బకర్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి గా ఉప ఖజా నా అధికారి సురేష్ బాబు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రిటైర్డ్ డాక్టర్ కృష్ణ గోపాల్ రెడ్డి,డాక్టర్ రంగన్న హాజరయ్యారు.కీ. శే,డి.ఎస్. నకారా గారి చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 70సంవత్సరాలు పూర్తి అయిన ఉద్యోగులను ఉప ఖజానా అధికారి చేత సన్మానించారు. సన్మానించి న వారిలో యం.రామ్ మోహన్,అస్సన్ అహమ్మద్, విజయ భాస్కర్ రెడ్డి, శ్యాం నథానియల్, రాజేంద్ర ప్రసాద్, ఆదినారాయణ, పెన్షన్ భవనంలో పని చేసే అటెండర్ లక్ష్మి గార్ల ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్,సెక్రెటరీ రామ్ మోహన్,అసోషియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, విజయ లక్ష్మి ,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


డిఇఓకి వినతిపత్రం ఇస్తున్న ఎంఇఎఫ్ నాయకులు

## ఉపాధ్యాయుడి సస్పెన్షన్ ఎత్తివేయాలి

*మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్..*
**రోళ్ల, డిసెంబర్ 17 :**
మడకశిర మండలం హరేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గా పనిచేయుచున్న నరసింహమూర్తి ని సస్పెండ్ చేసారని కావున ఉపాధ్యాయుని సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాల్సిందిగా ఆంధ్ర ప్రదేశ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎం ఇ ఎఫ్ )నాయకులు మెమొరండం తో కూడిన వినతి పత్రం డీఈఓ కార్యాలయం కొత్తచెరువు లో డీఈవో కి ఇచ్చారు.గౌరవ శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కృష్ణప్ప గారు స్పందిస్తూ తక్షణమే నిజ నిర్ధారణ కమిటీ వేసి విధులకు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన ( ఎం ఇ ఎఫ్ )జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర కార్యదర్శి కే. భూతన్న, అనంతపురం జిల్లా ఎంఈఓ అధ్యక్షులు ఎం రమేష్, శ్రీ సత్య సాయి జిల్లా ఎం.ఇ. ఎఫ్ కార్యదర్శులు వి. ఎన్ మాలింగప్ప, జి.రామకృష్ణ, నాయకులు రామకృష్ణ శంకరప్ప, మారుతి ప్రసాద్,మూర్తి, గోవిందప్ప, విశ్రాంతి ఉపాధ్యాయులు రామకృష్ణ ,గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఆధునిక పద్ధతితో మల్బరీ సాగు

**గుడిబండ, డిసెంబర్ 17:**
ఆధునిక పద్ధతితో మల్బరీ సాగు చేస్తే అధిక దిగుబడును సాధించవచ్చని పట్టు పరిశ్రమ శాఖ జేడి శోభారాణి, ఏడి హనుమంత నాయక్ లు పేర్కొన్నారు. పరిధిలోని జమ్ముల బండ గ్రామ సమీపన ఉన్న ప్రభుత్వ పట్టు క్షేత్రంలో బుధవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాలతో అస్సాం, రాంచి ఒరిస్సాలో రైతులు సాగు చేస్తున్న టస్సార్, అర్జున్, సోము, సొల్లు అను చెట్ల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్ల పైన పెంచే నాన్ మల్బరీ పురుగుల ద్వారా చెట్లపైనే పండించుకునేందుకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఈరోజు మొక్కలు నాటడం జరిగింది. ఈ మొక్కలు మూడు సంవత్సరాలకు ఈ చెట్ల పైన పురుగులను వదిలి పట్టు పెంచే విధముగా రైతులను ప్రోత్సహించేందుకు దీనికోసం ఉపాధి హామీ నిధుల ద్వారా ఈ చెట్ల పెంపకం జరుగుతుందన్నారు. రైతులు నూతన పద్ధతి ద్వారా మలబరి సాగు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప మాజీ సర్పంచ్ శ్రీనాథ్ శివకుమార్ పట్టు పరిశ్రమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరప్రసాద్ జన్మదినం

**పెదకూరపాడు, డిసెంబర్ 17 :**
దివ్యాంగుల సేవలో వరప్రసాద్ జన్మదినాన్ని జనచైతన్య సమితి నిర్వహించడం అభినందనీయమని, దివ్యాంగుల పట్ల ఎవరు చిన్న చూపు చూడకూడదని వారికి అన్నదానం చేయడం అభినందనీయమని ఆర్టీసీ టికెట్ ట్రాఫిక్ విశ్రాంత ఇన్స్పెక్టర్ గుడిపూడి హనుమంతరావు అన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన చెవిటి,మూగ,మానసిక వికలాంగుల ఆశ్రమంలో పెదకూరపాడుకు చెందిన జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్వివిఎస్ వరప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆపదంటే అక్కున చేర్చుకునే మనసున్న మహారాజు వరప్రసాద్ అని ఆయన పుట్టినరోజు పరివర్తన విభిన్న ప్రతిభావంతుల చిన్నారుల మధ్య జరపటం ఆనందంగా ఉందన్నారు.కుల, మత




ప్రాంత విభేదం లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించి ఆపదంటే సహాయానికి ముందుకు వచ్చే వ్యక్తి వరప్రసాద్ అని అన్నారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ చెవిటి,మూగ, మానసిక వికలాంగులను ఎవరు చిన్న చూపు చూడకూడదని అన్నారు.ఈ




కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, పరివర్తన నిర్వహకులు కొరబండి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా కేకు కట్ చేసి విభిన్న ప్రతిభావంతులకు తినిపించారు.అనంతరం పలావు పొట్లాలను పంపిణీ చేశారు.


రాయల చెరువులో విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం. పరిశుభ్రంగా ఉండాలని సూచిస్తున్న అధికారులు

## విష జ్వరాలపై అవగాహన

**యాడికి, డిసెంబర్ 17 :**
మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో బుధవారం వైద్య అధికారుల ఆధ్వర్యంలో విశ్వ జ్వరాలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల ప్రకారం రాయలచెరువు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్ డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రాయలచెరువు 2 సచివాలయం పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేశారు. ప్రజలకు డెంగు, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా మొదలగు జ్వరాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత , డ్రై డే ఫ్రైడే గురించి వివరించారు. ప్రతి శు క్రవారం వార్డులోని ప్రజలందరూ ఫ్రైడే డ్రై డే తప్పక పాటించాలన్నారు.
అలాగే రాయలచెరువు 2 సచివాలయం ఏఎన్ఎం బయమ్మ ఎంఎఫ్ టు డైరీని పరిశీలించారు. ప్రతిరోజు వార్డులో జ్వరం వచ్చిన ప్రజలకు తప్పక రక్త పూతలు తీయాలనిన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ సాయిలతకు సూచనలు సలహాలు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గునియా రక్త పరీక్షలు


రికార్డులను పరిశీలిస్తున్న తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు

నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సభ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, రాయలచెరువు మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్ ,ఏఎన్ఎం, ఎంపీహెచ్ఏ మెయిల్ మైనుద్దీన్, ఎమ్ ఎల్ హెచ్ పి ఉమా ఆశా కార్యకర్త స్వాతి పాల్గొన్నారు.


శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని మేళతాళాలతో తీసుకుని వస్తున్న దృశ్యం. మహిళలు కళాశాలతో ఊరేగింపుగా వస్తున్న దృశ్యం

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభం

**విగ్రహ ప్రతిష్ఠ..**
**కళాశాలతో ఊరేగింపు. .**

**అమరాపురం, డిసెంబర్ 17 :**
మండల పరిధిలోని వలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని బుధవారం ప్రారంభించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహమును మేళ తాళాలతో ఊరేగింపుగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి చేరుకొని బ్రాహ్మిని ముహూర్తంలో గణపతి పూజ, పంచామృత అభిషేకం, కలశాలకు పూజ, పూర్ణాహుతి పూజలు నిర్వహించి శ్రీ అయ్యప్ప స్వామి ప్రధాన అర్చకులచే ప్రతిష్టాపన చేశారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ దాతలు రామకృష్ణ, రామలక్ష్మి, సరస్వతి, మేఘ అందజేశారు. శ్రీ అయ్యప్ప స్వామి హోమ%శ్రీ% పూజల్లో రామకృష్ణ లత, ,శివకుమార్ శృతి, అశోక్ పవిత్ర పాల్గొన్నారు. మహిళలు కలశాలతో ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేసి పూజలు నిర్వహించారు . శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ ధరించిన భక్తులు


శ్రీ అయ్యప్ప స్వామికి హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.. శ్రీ అయ్యప్ప స్వామి కమిటీ వారు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు శివ రుద్రప్ప, శివకుమార్ (బుజ్జి) బి.ఎస్. నాగరాజు, నిరంజన్ మీసేవ,, చంద్రశేఖర్ గౌడ్, జితేంద్ర, నాగేంద్రప్ప, గొల్ల ఈరన్న, పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామి నూతన విగ్రహం ప్రతిష్టాపన. శ్రీ అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహిస్తున్న మాలాధారణ ధరించిన భక్తులు. హోమం నిర్వహిస్తున్న దృశ్యం


వ్యవసాయ కార్యాలయానికి చేరిన ఎరువులు, డి.ఏ.పి, పశువుల దాణా, టార్పాలిన్లు

## సబ్సిడీ ఎరువులు, టార్పాలిన్ కొనుగోలు చేయండి

**అమరాపురం, డిసెంబర్ 17:**
అమరాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు కావలసిన టార్పాలిన్లు, ఎరువులు విక్రయిస్తామని మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, డైరెక్టర్ దాదు, ధనంజయ తెలిపారు. 18–30 (350) జి.ఎస్.ఎమ్. ధర రూ. 2600, 18–30 (300) జి. ఎస్. ఎం. ధర రూ. 1900, 30–24 (350) జి. ఎస్. ఎం. ధర రూ. 3600కు విక్రయిస్తున్నామన్నారు. వీటిని నిరంతరంగా పంపిణీ చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు కావలసిన డి. ఏ. పి., కాంప్లెక్స్, వాటర్ సాలిబుల్ ఎరువులు, పశువుల దాణా, వేప పిండిలి అందుబాటులో ఉంచామన్నారు.


సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రామారావు

## కుటుంబ సర్వే నిర్వహించండి

**ఎంపీడీవో రామారావు..**

**అమరాపురం, డిసెంబర్ 17:**
అమరాపురం మండలం అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబాన్ని సర్వే చేయాలని ఎంపీడీవో రామారావు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సచివాలయ సిబ్బంది కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబ సర్వే నిర్వహించాలని, ప్రభుత్వం నుంచి ఏ ఏ పథకాలు అందినచో వాటి సేకరించి నమోదు చేయాలని, సూపర్ సిక్స్ పథకాలు అమలు ,వివిధ ప్రభుత్వ పథకాలు అమలు వివరాలను సర్వే నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోళ్ల ఎస్ఐగా గౌతమి

**వీరేష్ ధర్మవరం బదిలీ ..**

**రోళ్ల, డిసెంబర్ 17 :**
రోళ్ల ఎస్ ఐ గా గౌతమి ని నియమిస్తూ ఉన్నతధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గౌతమి హిందూపురం రూరల్ నుంచి రోళ్ల కు బదిలీ పై రానున్నారు. ఇక్కడ పని చేస్తున్నా కె. వీరేష్ ధర్మవరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లానున్నారు.కె. వీరేష్ అగళి మండలం లో పనిచేస్తూ నవంబర్ 3 న రోళ్ల ఎస్ ఐ గా పదవి బాధ్యతలు తీసుకొన్నారు. వీరేష్ కేవలం నెలన్నర రోజులు మాత్రమే రోళ్ల మండలంలో పని చేశారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్


*రూ. 12.500 స్వాధీనం..*

**యాడికి, డిసెంబర్ 17 :**
యాడికి– బుగ్గ రోడ్డు పక్కన ఉన్న కంపచెట్లలో గ్యాంబ్లింగ్ (పేకాట) ఆడుతున్న స్థావరంపై సిఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి దాడులు చేసి ఐదుగురు పేకాట జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.12,500 నగదు, పాత టీవీఎస్ ఎక్సెల్ వాహనం, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రోత్సాహకాలు ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలి

**రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ ..**

**యాడికి. డిసెంబర్ 17 :**
ప్రభుత్వం గొర్రెల కాపరులకు ప్రోత్సహకాలు ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ కోరారు. పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం గొర్రె కాపురులను కలిసి గొర్రెలను రైతు సంఘం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ


గొర్రెల మంద

గొర్రెల కాపరులు తమ దృష్టికి విషయాలు తీసుకువచ్చారన్నారు. పూర్వీకుల నుంచి గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, రాను రాను తమ జీవన పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారయిందని వాపోయారన్నారు. నూరు గొర్రెలు కొనుగోలు చేయాలంటే 10 నుంచి 12 లక్షల ఖర్చు అవుతోందని, ఆ తర్వాత మేపు ఖర్చులు మందు ఖర్చులు అన్ని దాదాపుగా లక్ష పైగా అవుతోందన్నారు. వాటిలో ఆదాయం వస్తుందంటే రాకపోగా మధ్య మధ్యలో బొబ్బ వ్యాధి, మశూచి వ్యాధి, గిట్ట వాపులు ,మూతి వాపులు,పుర్రువ్యాధులు రావడం వల్ల చాలా గొర్రెలు చనిపోతున్నాయని చెప్పారన్నారు. బయట మందులు కొనుగోలు చేయాలంటే విపరీతమైన ధర ఉంటోందని, ప్రభుత్వం సరిగా మందులు అందించడం లేదన్నారు. వ్యాధులు వచ్చిన వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించి మందులు, వ్యాక్సిన్స్ అందిస్తే కొంత ఊరట కలుగుతుందని, లేకుంటే పూర్తిగా నష్టపోవాల్సి వస్తోందని వాపోయారన్నారు.
గ్రామ శివారులో వర్షాకాలం మేపుకొని, వేసవికాలం బళ్లారి , ఆదోని ప్రాంతాలకు పోయి అక్కడ మేపు కొనుగోలు చేసి గొర్రెలను మేపాల్సి వస్తోందని అన్నారన్నారు. ఫలితంగా అధిక ఖర్చుఅవుతోందని, ప్రభుత్వం ప్రోత్సాహాలకు ఇవ్వాలని గొర్రెల కాపరులు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. గొర్రెలు మేపే వారికి పచ్చికబయళ్లు ఏర్పాటు చేయాలని, నీటి కుంటలు ా ఏర్పాటు చేయాలని, వర్షాకాలంలో గొర్రెలు అనేక వ్యాధులతో చనిపోతున్నందున వారికి పెద్ద పెద్ద షెడ్లు ఉచితంగా ఏర్పాటు


సమస్యపై గొర్రె కాపరుల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు యాదవ్

చేయాలని, 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే గొర్రెలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గొర్రెలన్నీటికి ఉచిత బీమా విధానాన్ని తీసుకురావాలని, గొర్రెలు వ్యాధి బారినపడకుండా ఎప్పటికప్పుడు మందులు అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల యజమానులు రామ్ సుదర్శన్ రామదాసు ,నాగరాజు, రమేష్,బోలికోండి, చంద్రప్ప, వెంకట రాముడు, సుధాకర్, రంగనాయకులు, రామాంజని, వెంకటేశు, అనుమప్ప, బాల మద్దిలేటి, రామకృష్ణ, బాలకృష్ణ ,రంగనాయకులు, ఏం బాలకృష్ణ, సురేష్, పాల్గొన్నారు.



# మరో హిందీమూవీలో తమన్న

మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.


# వారణాసి సెట్స్‌కి వస్తా.. జేమ్స్ కామెరూన్

'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా




కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంఛైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.

# రొమ్ము కాన్యసర్ మహిళలకు ఆపరేషన్లు



సోనూసూద్ మరో బృహత్తర కార్యక్రమం ఇప్పటికే ఎంతోమందికి సాయం చేసి సోనూసూద్ రియల్ లైఫ్ హీరో అనిపించుకున్నారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన తన మంచి మనసును చాటుకున్నారు. తన ఫౌండేషన్ ద్వారా దేశంలో ఉన్న **500** మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపై మరింత దృష్టిసారించినట్లు తెలిపారు. మొత్తం **500**కి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. **500** మంది మహిళలను మేం కాపాడగలిగాం. వారంతా కొత్త జీవితాన్ని పొందారు. వారి కుటుంబాల్లో ఆనందం నింపినందుకు నేనెంతో సంతోషంగా ఉన్నాను. సమష్టి కృషి ద్వారా మాత్రమే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయని సోనూసూద్ తెలిపారు. వైద్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు.

# ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Guntur... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.